

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీలోకి ముగ్గురు

ప్రజాశక్తి-కాకినాడ

ఇటీవల కాకినాడలో నిర్వహించిన ఎస్‌ఎఫ్‌ఐ 24వ రాష్ట్ర మహాసభలలో కాకినాడ జిల్లా నుంచి ముగ్గురు రాష్ట్ర కమిటీకి ఎన్నికయ్యారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.వరహాలు, ఎం.గంగా సూరిబాబు, జిల్లా కమిటీ సభ్యురాలు చిన్ని రాష్ట్ర కమిటీలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణ కోసం జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాం చేస్తామన్నారు. జిల్లాలో ఉన్న సమస్యలపై రాష్ట్ర కమిటీలో చర్చించి రాష్ట్రస్థాయి పోరాటం నిర్మిస్తామన్నారు. జిల్లా నుంచి ఎన్నికైన ముగ్గురు సభ్యులకు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ తరఫున అభినందనలు తెలిపారు.

2023 స్మృతి కవనం...



కొంత ఖేదం.. కొంత మోదం.. సుఖసంతోషాలు, కష్టనష్టాలతో ఈ ఏడాది మరో కొన్ని గంటల్లో కాలగమనంలో కలిసిపోనుంది. మంచిచెడులను మనకే వదిలేసి మాయమైపోనుంది. జరిగిన తప్పుల నుంచి గుణపాఠాలు నేర్చుకుని మంచిగా జీవించాలనే సందేశాన్నిచ్చింది. ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసింది. రాజకీయ మార్పులకు వేదికైంది. ఎన్నో స్మృతులను తనలో నిక్షిప్తం చేసుకుంది. ఆ స్మృతుల కవనం ఒకసారి మననం కోసం...

జనవరి 2023



సిఐటియు చైతన్య ర్యాలీ

1న సిఐటియు కార్మిక చైతన్య ర్యాలీ ఆదివారం తూర్పుగోదావరి జిల్లాలో ప్రవేశించింది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద కాటన్ విగ్రహానికి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు, అఖిలభారత జాతీయ ఉపాధ్యక్షులు బేబిరాణి పూలమాలలు వేసి నివాళు లిర్పంచారు. పలుచోట్ల సభల్లో వారు మాట్లాడారు.
2న సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి రాజమహేంద్రవరం పర్యటించారు. పెన్షన్ పెంపును లాంఛనంగా ప్రారంభించారు.
9న పరంపర అక్రమాలపై ఎపి పేపరు మిల్లు ఎదుట కార్మికులు గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. పంప్‌హౌస్‌ను అడ్డుకోవటంతో పేపరు మిల్లు యాజమాన్యం మధ్యాహ్నం తర్వాత తాత్కాలికంగా ఉత్పత్తిని నిలిపివేసింది.
22న కాకినాడకు చెందిన డాక్టర్ చంద్రశేఖర్‌పద్మ పురస్కారానికి ఎంపికయ్యారు.

ఫిబ్రవరి 2023



బాలోత్సవం

6న సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్‌వాడీలు కదం తొక్కారు. . కాకినాడ జిల్లా జడ్‌పి సెంటర్ వద్ద జరిగిన మహాధర్నాకు వేలాది మంది అంగన్‌వాడీలు తరలి వచ్చారు.సిఐటియు అఖిలభారత ఉపాధ్యక్షులు జి.బేబిరాణి మాట్లాడారు. రాజమహేంద్రవరంలో పోలీసులు, అంగన్‌వాడీల మధ్య తోపులాట చోటు చేసుకుంది
9నజి.రాగంపేట గ్రామంలో నిర్వహిస్తున్న అంబటి సుబ్బన్న అండ్ కో ఆయిల్ కంపెనీకి చెందిన పరిశ్రమలో ఆయిల్ ట్యాంకర్ క్లీన్ చేయడానికి దిగి ఊపిరి ఆడక ఏడుగురు కార్మికులు మృతి చెందారు.
15న కాకినాడలో ఒమెన్స్‌హాకీ జాతీయ పోటీలు ప్రారంభమయ్యాయి.
16న ఉమ్మడి జిల్లాలో చంద్రబాబు పర్యటించారు. అనపర్తి వద్ద ఆయన రోడ్‌షోను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది
25న రాజమహేంద్రవరంలో గోదావరి బాలోత్సవం జరిగింది. పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు.

మార్చి 2023



పరామర్శ

4న గన్నవరం ఘటనల నేపథ్యంలో టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌తో పాటు మరో 13 మంది రాజమహేంద్రవరం సెంట్రల్ జైలును నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు.
5న టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, డిసిసిబి మాజీ చైర్మన్ వరుపుల రాజా గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. టిడిపి అధినేత చంద్రాబు ఆయన భౌతికకాయాన్ని సందర్శించారు.
19న 'చలో విజయవాడ' నేపథ్యంలో తూర్పుగోదావరి సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నగర కార్యదర్శి బి.పవన్, ఐద్వా జిల్లా కార్యదర్శి టి.తులసి, సిఐటియు నాయకులను గృహనిర్బంధం చేశారు.
20న అంగన్‌వాడీ కార్యకర్తల పట్ల పోలీసులు వైఖరిని నిరసిస్తూ కాకినాడలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.

ఏప్రిల్ 2023



వసంతకుమార్‌కు నాయకుల నివాళి

5న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీ జిల్లా అమలాపురంలో సైకో వీరంగం సృష్టించాడు. ఇద్దరు మహిళలపై చాకుతో దాడి చేశారు. గొంతు కోయడంతో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, మరో మహిళ తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.
18న కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెంలో బయోడీజిల్ ట్యాంకులోకి దిగిన ఇద్దరు కార్మికులు ఊపిరాడక మృతి చెందారు.
21న కెవిపిఎస్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి, ప్రజా సంఘాల నాయకుడు పచ్చిమాల వసంత కుమార్ (52) గురువారం అర్ధరాత్రి గుండెపోటుతో మతి చెందారు.
30న రాజమహేంద్రవరంలో మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి భవానీ భర్త ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను అరెస్టు చేశారు

మే 2023



వర్షార్పణం

1న కురిసిన అకాల వర్షాలతో వందలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. సుమారు 90వేల ఎకరాల్లో వరిపంటకు నష్టం వాటిల్లినట్టు ప్రాథమిక అంచనా వేశారు.
4న రామచంద్రపురం, మండపేటల్లో పాడైన పంటలను టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పరిశీలించారు. ఆయన పర్యటన రెండు రోజుల పాటు సాగింది.
10న కోనసీమ జిల్లాలో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పర్యటించారు. 11న రైతు ప్రతినిధులతో భేటీ అయ్యారు.
14న తాళ్లరేవు మండలం కోరంగిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు.
27న రాజమహేంద్రవరం రూరల్ వేమగిరిలో టిడిపి మహానాడు జరిగింది. టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 28న బహిరంగ సభలో మినీ మేనిఫెస్టో ప్రకటించారు.

జూన్ 2023



వారాహి యాత్ర

12న తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల సమీపంలోని అనంతపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. వీరిలో ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామానికి చెందిన వారితోపాటు, చాగల్లు మండలం ఊనిగట్ల, పోలవరం మండలం ఎన్ఎన్‌డి పేటకు చెందిన వారు ఉన్నారు.
14న సత్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం పవన్‌కళ్యాణ్ వారాహి యాత్రను ప్రారంభించారు. కత్తిపూడిలో బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. 20వరకూ కాకినాడ జిల్లాలో ఆయన యాత్ర సాగింది. అనంతరం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రవేశించింది. 25న కోనసీమ జిల్లాలో యాత్ర ముగిసింది.
29న కాకినాడలో బ్రెయిన్ డెడ్ అయిన ఒక మహిళ మూత్రపిండాన్ని గ్రీన్ ఛానల్‌లో విశాఖకు తరలించారు.

జులై 2023



వరద పోటు

1న అంగన్‌వాడీల పోరు యాత్ర రాజమహేంద్రవరం చేరుకుంది. కోటిపల్లి బస్టాండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.బేబీరాణి, కె.సుబ్బరావమ్మ మాట్లాడారు.
2న గోకవరం మండలం తిరుమలాయపాలెం ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని సమగ్ర విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేయాలని దళిత, గిరిజన ప్రజాసంఘాల నాయకులు హోమ్ మంత్రి తానేటి వనితను కలిసి వినతిపత్రం అందజేశారు.
11న తమ సమస్యలు పరిష్కరించాలని రాజమహేంద్రవరం సబ్ కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీలు 36 గంటల మహాధర్నా నిర్వహించారు.
12న రాజమహేంద్రవరంలో మహా ర్యాలీ నిర్వహించారు.
23న గోదావరి ఉధృతితో అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 30కి పైగా లంకగ్రామాలు ముంపు బారిన పడ్డాయి.
28న మరోమారు వరదలు ముంచెత్తాయి


ఆగస్టు 2023



ఎస్‌ఎఫ్‌ఐ సైకిల్ ర్యాలీ

4న తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని విద్యుత్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు విద్యుత్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు.
8న సిఎం జగన్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఇదే రోజు తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి, దేవరపల్లి, గోపాలపురంలో టిడిపి అధినేత చంద్రబాబు పర్యటించారు. 8న కోనసీమ జిల్లాలో పర్యటించారు.
12న సిఎం జగన్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించారు. అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరించారు.
16న చంద్రబాబు రాజమండ్రి వచ్చారు. 17 నుంచి 3 రోజులపాటు చంద్రబాబు కోనసీమ పర్యటించారు. రావులపాలెం, అమలాపురం బహిరంగ సభలో మాట్లాడారు.
22న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన సైకిల్ యాత్ర నిర్వహించారు. ఎంఎల్‌సి ఐవి పాల్గొన్నారు.

సెప్టెంబర్ 2023



రిమాండ్ ఖైదీ

2న టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర తూర్పు గోదావరి జిల్లాలోకి ప్రవేశించింది. గోపాలపురం, నల్లజర్ల, దేవరపల్లిలో ఆయన యాత్ర సాగింది.
3న టిడిపి అధినేత చంద్రబాబు కాకినాడ జిల్లా అచ్చంపేటలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోని 36 నియోజకవర్గాల ఇన్‌చార్జిల సమావేశంలో పాల్గొన్నారు. టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నల్లజర్ల నుంచి యువగళం పాదయాత్రను ప్రారంభించారు.
9న టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర కోనసీమ జిల్లా మలికిపురంలోకి ప్రవేశించింది. 10న చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి శ్రేణుల ఆందోళనలు నిర్వహించాయి.
11న టిడిపి అధినేత చంద్రబాబును రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు రిమాండ్ నిమిత్తం అర్ధరాత్రి తరలించారు. దీంతో నగరంలో హై ఎలర్ట్ ప్రకటించారు. యువగళం యాత్ర నిలిచింది.

అక్టోబర్ 2023



గృహ ప్రవేశం

2న ధవళేశ్వరం, రాజమహేంద్రవరం, కొవ్వూరుల్లో ప్రజాసంఘాల నాయకుల ఇళ్లల్లో ఎన్ఐఎ తనిఖీలు నిర్వహించింది.
4న రాజమహేంద్రవరంలో రాష్ట్ర నిరుద్యోగసదస్సు జరిగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎంఎల్‌సిలు లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.
6న సిపిఎం రాష్ట్ర వర్కుషాపు రివర్‌బే హోటల్‌లో ప్రారంభమైంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.
11న యానిమేటర్లు సమస్యలను పరిష్కరించాలంటూ కలెక్టరేట్ల వద్ద ఆందోళనకు దిగారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.
12న సామర్లకోటలోని ఈటిసి, ప్రత్తిపాడు రోడ్డు లేఅవుట్లలో సామూహిక గృహప్రవేశాలను సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు.
31న రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు విడుదల అయ్యారు.

నవంబర్ 2023



ప్రజా రక్షణ భేరి

3న ఎఐఎఫ్ఎఫ్‌డబ్ల్యుఎఫ్ జాతీయ సమావేశాలు శుక్రవారం కాకినాడలో ప్రారంభమయ్యాయి. సమైక్య జాతీయ అధ్యక్షుడు దెబాశేష్ బర్మన్ అధ్యక్షత వహించారు.
5న ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర తుని వద్ద కాకినాడ జిల్లాలో ప్రవేశించింది. 6న తూర్పుగోదావరి జిల్లా 7న కోనసీమ జిల్లాల్లో కొనసాగింది.
8న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు నిరసనగా బంద్ జరిగింది.
11న పాలస్తీనాపై ఇజ్రయిల్ దాడులను నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నాలు జరిగాయి.
27న నిలిచిన యువగళం పాదయాత్ర 79 రోజుల విరామం అనంతరం తిరిగి సోమవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం పొదలాడ నుంచి తిరిగి ప్రారంభమైంది.

డిసెంబర్ 2023



సాబ్జీ మరణం


2న యువగళం యాత్రం కాకినాడ జిల్లాలో ప్రవేశించింది. .4న మిచౌంగ్ తుపాను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాను అతలాకుతలం చేసింది. భారీ, వర్షాలు ఈదురు గాలులకు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.
12 నుంచి అంగన్‌వాడీలు నిరవధిక సమ్మెకు దిగారు. సమ్మెలో భాగంగా వివిధ రూపాల్లో నిరసనలు తెలిపారు. వీరికి పలు ప్రజా, కార్మిక సంఘాలు, వామపక్షాలతో పాటు టిడిపి, జనసేన, కాంగ్రెస్ మద్దతు తెలిపాయి. 12న సమగ్రశిక్ష, 26న మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్లారు.
15న పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.
27 నుంచి 30వ వరకూ కాకినాడలో ఎస్ఎఫ్ఐ 24వ రాష్ట్ర మహాసభ జరిగింది. అఖిల భారత నాయకులు హాజరయ్యారు.

సిఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-కాకినాడ

పెన్షన్ పెంపు కార్యక్రమంలో భాగంగా జనవరి 3న కాకినాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాల్గొనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సిఎం పర్యటనకు చేపట్టవలసిన చర్యలపై ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి, సిఎం పర్యటనల సమన్వయకర్త తలశిల రఘురామ్, కాకినాడ ఎంపీ వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా, కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు, పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ పాల్గొన్నారు.

ఈ సమావేశంలో కలెక్టర్ కతికా శుక్లా మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలు, లబ్ధిదారులు తరలి వచ్చేందుకు అవసరమైన రవాణా వాహనాలను ఏర్పాటు చేయాలని డిటిసిని ఆదేశించారు. వాహనాల రూట్లు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, బందోస్తు ఏర్పాట్లపై పోలీసు శాఖకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో రోడ్ షో, బహిరంగ సభల వద్ద పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటుకు రోడ్లు భవనాల ఎస్ఇని ఆదేశించారు. హెలిపాడ్, రోడ్ షో, బహిరంగ సభల వద్ద అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక మెడికల్ క్యాంపులు, కాన్వాయ్‌లో వైద్యాధికారులతో కూడిన అంబులెన్స్ ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఒకు సూచించారు. ఎస్‌సి ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వాహనదారులకు ముందుగానే ఏ ప్రదేశంలో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలో సమాచారం అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. సమన్వయకర్త తలశిల రఘురామ్ మాట్లాడుతూ సిఎం పర్యటనకు హాజరయ్యే ప్రజలు, లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని సదపాయాలూ కల్పించాలని అధికారులను కోరారు. అంతకు ముందు ఆయన ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ ప్రదేశం రంగరాయ క్రీడా మైదానం, హెలిప్యాడ్ నిమిత్తం జిల్లా పోలీసు మైదానం, రోడ్స్ షో నిర్వహించే ప్రదేశాలను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లను సూచించారు. ఈ సమావేశంలో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్ నాగనరసింహారావు, జెడ్‌పి సిఇఒ ఎ.రమణారెడ్డి, ఇన్‌ఛార్జి డిఆర్ఒ కె.శ్రీరమణి, కాకినాడ పెద్దాపురం ఆర్‌డిఒలు ఇట్ల కిషోర్, జె.సీతారామరావు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్‌పి ప్రజాప్రతినిధులు



జెండాను ఆవిష్కరిస్తున్న ప్రసన్నకుమార్

ఘనంగా ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ ఉత్సవం

ప్రజాశక్తి-కాకినాడ

ఎస్‌ఎఫ్‌ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం శనివారం కాకినాడ కచేరి పేటలోని ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం జెండాను ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ ఆవిష్కరించారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణకు, విద్యార్థుల సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ నిరంతరం రాజీ లేని పోరాటం చేస్తోందన్నారు. గత 54 ఏళ్లలో 279 మంది ప్రాణత్యాగం చేశారన్నారు. ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణకు దేశంలో నికరంగా పోరాడే సంఘం ఎస్‌ఎఫ్‌ఐ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటం ఉధతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.వరహాలు, ఎం.గంగాసూరిబాబు, రాష్ట్ర నాయకులు రవి, అక్బర్, అశోక్, గోపాల్, ఆదర్శ్, శివరాజ్ పాల్గొన్నారు.

11వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-కాకినాడ



వినతి పత్రాలు అందిస్తున్న నాయకులు

సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె శనివారం 11వ రోజుకు చేరుకుంది. పిలుపుమేరకు జాతీయోద్యమ నాయకులు మహాత్మా గాంధీ, జగ్జీవన్‌రామ్, జ్యోతిబా పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి వినతిపత్రాలను అందించారు. సత్య నాగమణి, పివివి.మహాలక్ష్మి, పి.రాజు, రమణ, పి.సునీత, వి.సుజాత, కె.అనంతలక్ష్మి మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్ఎస్ఎ ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేసి తీరాలని, జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా రెగ్యులరైజ్ చేస్తానన్న హామీని అమలు జరిపేంతవరకు ఈ పోరాటాన్ని విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సమ్మెకు యుటిఎఫ్ నాయకులు కెఎంఎంఆర్.ప్రసాద్, ఎం.తాతారావు, సిహెచ్.త్రిమూర్తులు, కె.రవీంద్ర, కె.ఈశ్వరరావు, సత్యన్నారాయణ, ప్రకతి కుమార్, డానియెల్ మద్దతు తెలిపి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, జెఎసి నాయకులు ఎ.లోవరాజు, సహాయ కార్యదర్శులు జి.నారాయణ, శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పి.రాజు, ఎం.గంగాధర్ పాల్గొన్నారు.

వల్లభస్వామికి రూ.1.81 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలో శ్రీశృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.1,31,560, అన్నదాన విరాళాల ద్వారా రూ.45,982, కేశఖండన ద్వారా రూ.4,320 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. ఆలయ చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, కుంచె బుచ్చిరాజు, నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ప్రమాదంలో శనివారం ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాలుఇవి.. జొన్నాడ-మండపేట ఆర్అండ్బి రహదారిపై కొత్తూరు సెంటర్ దాటినా తర్వాత ఒఎన్జిసి రిగ్ దగ్గరికి వచ్చేసరికి రావులపాలెం నుంచి బైక్ పై స్వగ్రామం వెళ్తున్న వ్యక్తి కావేరి ట్రావెల్స్ బస్సు వెనకనుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మతి చెందాడని ఆలమూరు పోలీసులు తెలిపారు. అతనిని గండేపల్లి మండలం వీరేంద్రపురంకి చెందిన నక్కావీరన్న (29)గా గుర్తించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల పరిధిలో చేయ్యేరు పంచాయతి శివారు ఉప్పు చెరువు కొబ్బరి తోటలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని కాట్రేనికోన ఎస్ఐ ఎస్.నాగేశ్వరరావు తెలిపారు. పేకాటశిబిరంపై పోలీసుల దాడి చేసి రూ.32 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ట్రైనీ డిఎస్పి విష్ణు స్వరూప్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు.

అదే ప్రాంతంలో జరుగుతున్న పందుల పందేలపై దాడి చేసి ఐదుగురు వ్యక్తలను అదుపులోకి తీసుకున్నారు. ఈ రెండు సంఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కర్రల లోడు లారీ బోల్తా

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం జాతీయ రహదారి జిఎస్ఎల్ మెడికల్ కళాశాల పెట్రోల్ బంక్ ఎదురుగా కర్రలలోడుతో వెలుతున్న లారీ శనివారం తెల్లవారుజామున తిరగపడింది. నర్సీపట్నం నుంచి రాజమహేంద్రవరంలో పేపర్ మిల్లుకు కర్రలలోడుతో వెలుతున్న లారీ వెనుక నుంచి వస్తున్న వాహనానికి సైడ్ ఇచ్చే క్రమంలో లారీ డివైడర్ ఎక్కి రహదారిపై తిరగబడింది. కర్రలు రహదారికి అడ్డంగా పడడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో మెడికల్ కళాశాలకు సర్వీస్ రోడ్డు మీదుగా వాహనాలను మళ్లించారు.

సారా కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - గోపాలపురం

నాటుసారా విక్రయం చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఇబి సిఐ డి.సుధా ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని వేల్లచింతలగూడెం గ్రామంలో కుక్కల సూర్య మోహనకృష్ణ అనే వ్యక్తి సారా అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారంతో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బందితో కలిసి దాడి చేసి 12 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని మోహనకృష్ణను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. అలాగే గతంలో సారా కేసుల్లో ఉన్న గుబ్బల సాయిబాబును తహశీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రామవరంలో రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నాగార్జున రాజు తెలిపిన వివరాలివి. జగ్గంపేట మండలం రంగవల్లి నగర్కు చెందిన గాడి లక్ష్మి (62) రామవరం వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి బైక్తో ఢీకొని వెళ్ళిపోయాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న సభ్యులు

గ్రీన్ ఫీల్డ్ బాలలకు వస్త్రాల పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ప్రత్యేక అవసరాల్లో ఉన్న పిల్లలకు సహకారం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీలోమ్ బ్లైండ్ సెంటర్ అధినేత ప్రవీణ్ చక్రవర్తి పేర్కొన్నారు. గెడ్డం మణికుమార్ మౌనిక కుమారుడు ప్రేమ్ జోయ్ పుట్టినరోజు సందర్భంగా అచ్చంపేట వద్ద ఉన్న గ్రీన్ ఫీల్డ్ అంధుల పాఠశాలలో బాలబాలికలకు శనివారం నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాండ్రంకి రాజు, స్వాతి స్పీచ్ అండ్ హియరింగ్ కేర్ సెంటర్ అధినేత శ్రీను నాయక్, డి.యోనా, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

దోబీ ఘాట్ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని ఎకెపిఎం హైస్కూలు ఎదురుగా ఉన్న దోబీ ఘాట్ నిర్మాణ పనులు తక్షణం పూర్తి చేయాలని ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోనేటి రాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, పలువురు కౌన్సిలర్లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ మున్సిపల్ రూ.20 లక్షల అంచనా వ్యయంతో భూమిని మెరక చేయించి, సౌకర్యాలు కల్పిస్తామని కౌన్సిల్ తీర్మానం చేసిందన్నారు. కానీ నిర్మాణ పనులు నిలిచిపోయాయన్నారు. వాటర్ ట్యాంక్ గ్రౌండ్ లెవెల్లో నిర్మించడంతో ఉపయోగం లేదన్నారు. దోభీఘాట్ నిర్మాణంపై ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించింది. అధికారులు స్పందించి ఘాట్ నిర్మాణ పనులు త్వరితనగతిన పూర్తి చేయాలనానరు. సంఘం నాయకులు ఎస్.గంగన్న, బి.సత్యనారాయణ, ఎ.రాజు, పి.యేసు పాల్గొన్నారు.

19వ రోజుకు అంగన్వాడీల సమ్మె

అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శనివారం 19వ రోజుకు చేరింది. పలువురు అంగన్వాడీలకు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అంగన్వాడీలు శనివారం ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ ఇంటిని ముట్టడించారు. సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకటరమణ, యూనియన్ జిల్లా అధ్యక్షులు దడాల పద్మ మాట్లాడారు. ఎంపీ వంగా గీతకు వినతిపత్రం అందించారు. వారి సమస్యల పరిష్కారానికి సిఎం వైఎస్.జగన్తో మాట్లాడతానని ఎంపీ తెలిపారు. జ్యోతి, నీరజ, బేబీ, నాగమణి, ఎస్తేరు రాణి, వీరవేణి, వీరమణి, చామంతి, విజయ పాల్గొన్నారు. **పెద్దాపురం** అంగన్వాడీలకు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప మద్దతు తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంధి సత్యనారాయణ, తూతిక రాజు పాల్గొన్నారు. సమ్మెకు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర్వర్మ మద్దతు తెలిపారు. టిఎల్.పద్మావతి, సావిత్రి, స్నేహ, కాలే దేవి, నెహ్రూ కుమారి, చంటమ్మ, నాగమణి, లోవతల్లి, వసంత, తులసి, లక్ష్మి, వరలక్ష్మి, భవాని, వనకుమారి, కష్ణవేణి పాల్గొన్నారు. **తాళ్లరేవు** అంగన్వాడీలకు విఎఐలు మంగామణి, ఈశ్వరి బాయి, రత్నకుమారి, ప్రజా సంఘాల నాయకులు టి.ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్, అదృష్ట దీపుడు, వల్లు రాజబాబు మద్దతు తెలిపారు. వి.పద్మజ, ఆదిలక్ష్మి, ఉషా, పార్వతి, అరుణ, సత్య, నిర్మల పాల్గొన్నారు. **కోటనందూరు** సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి సమ్మెకు మద్దతు తెలిపారు. సిఐటియు నాయకుడు నక్కెళ్ల శ్రీనివాస్, వై.ధనలక్ష్మి, మేరీ సమాధానం, సుబ్బలక్ష్మి, ఉమామహేశ్వరి, కుమారి, లత, శ్రీదుర్గ, షకీలా, దుర్గాభవాని పాల్గొన్నారు. **కరప** అంగన్వాడీలు గ్రామాల్లో సచివాలయ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. ప్రాజెక్టు నాయకురాలు పి.వీరవేణి మాట్లాడారు. ఎస్.వరలక్ష్మి, ఎస్.కుమారి, దైవ కుమారి, ఆశారత్నం, కల్పలత, సత్యమాధవి. ఎం.భవాని, నారాయణమ్మ, మంగతాయారు, సరోజినీ, జ్యోతి, కల్పలత, పి.లక్ష్మి, ఎ.దేవి, బి.మనోజ, లక్ష్మి, సాయి దుర్గ, బి.భవాని పాల్గొన్నారు. **పిఠాపురం** పిఠాపురం, గొల్లప్రోలు తహశీల్దారు కార్యాలయాల వద్ద సమ్మె శిబిరాలలు కొనసాగాయి. ప్రజావాణి, వి.వెంకటలక్ష్మి, సత్యవతి, రామతులసి, ప్రభ, మంగా, విజయశాంత, నళిని పాల్గొన్నారు.



ఎంపీ వంగా గీతతోత మాట్లాడుతున్న అంగన్వాడీలు



పిఠాపురంలో..



పెద్దాపురంలో..



కోటనందూరులో..



శిబిరంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ రాజప్ప

5వ రోజుకు మున్సిపల్ వర్కర్ల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం

సమస్యల పరిష్కారం కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శనివారం 5వ రోజుకు చేరుకుంది. యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరం వద్దకు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు వచ్చి మద్దతు తెలిపారు. మున్సిపల్ చైర్పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, ముప్పన వీర్రాజు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివకోటి అప్పారావు, వర్రె గిరిబాబు, ఇసరపు దుర్గాప్రసాద్, సింగంపల్లి సింహాచలం, ముత్యాల దుర్గ, వర్రే భవాని, దొండపాటి శేషారావు, మడికి మోహన్ రావు, యాసలపు శ్రీకాంత్, వర్రె రాజేష్, కె.వి రమణ, బాసిన భద్రరావు, నాగేశ్వరరావు, ఆర్.సురేష్, చేపల శ్రీను, కందుల సురేష్, లోవరాజు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో శానిటేషన్ వర్కర్స్ నిరసన

ప్రజాశక్తి-పిఠాపురం (గొల్లప్రోలు)

నగర పంచాయతీ శానిటేషన్ వర్కర్స్ చేస్తున్న సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా కళ్లకు గంతులు కట్టుకొని నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు కె.చిన్న, సిహెచ్వి.రమణ మాట్లాడారు. శానిటేషన్ కార్మికుల సమస్యలు ఇప్పటికైనా ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యేసమ్మ, సత్య మోహన్, శివ, సత్యవతి, రాజమోహన్, రాజులు, ఎన్.సింహాచలం, పార్వతి, లోవబాబు, బి.వెంకటేశ, ఎం.రవి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మద్యం లేని వేడుకలు చేసుకోవాలి

ప్రజాశక్తి-పిఠాపురం

మద్యం లేని నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని జనవిజ్ఞానవేదిక, మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం జెవివి, మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మద్యం వద్దు ఆరోగ్యం ముద్దు, మద్యపానం ఆరోగ్యానికి హానికరం, మద్యం మొదట కిక్కునిస్తుంది తరువాత నెత్తురు కక్కిస్తుది అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు వి.సత్యనారాయణ రెడ్డి, ప్రిన్సిపల్ వి.కేశవరావు, ప్రచార కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.సూర్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేమగిరి తలుపులు, నేమిశెట్టి గంగాబాబు, కరణం విశ్వనాథం, వనపర్తి సూర్యనారాయణ పాల్గున్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆనూరు, తూర్పు పాకలు పంచాయతీ కార్యాలయాల వద్ద కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు జరుగుతున్న 17 సంక్షేమ పథకాలపై శనివారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులకు ఆనూరు సర్పంచ్ నూకపల్లి అనితారాణి, తూర్పుపాకలు సర్పంచ్ పడాల అన్నపూర్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకాలకు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకుంటే వారికి పథకాలు అమలు జరుగుతాయన్నారు ఎంపిటిసి చిట్టూరి లోవమణి, పడాల వీర రాఘవ, కూనపురెడ్డి స్వామి, ఆనూరు పంచాయతీ కార్యదర్శి శ్యామల, తూర్పు పాకలు పంచాయతీ కార్యదర్శి బషీర్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

ప్రజాశక్తి - యానాం

యానాం నుంచి ఆంధ్ర ప్రాంతానికి శుక్రవారం అర్ధరాత్రి అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు. యానాం నుంచి రూ.12,500 విలువైన 74 మద్యం బాటిళ్లను అంబేద్కర్ కోనసీమ జిల్లా, మురమళ్లకు చెందిన కట్టా గణేష్ బైకుపై తరలిస్తుండగా కనకాలపేట ఏటిగట్టు ప్రాంతంలో పట్టుకున్నామన్నారు. తదుపరి చర్యల నిమిత్తం నిందితుని యానాం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్కు అప్పగించామన్నారు.

డ్రీమ్స్లో ఉత్సాహంగా న్యూయర్ వేడుకలు

ప్రజాశక్తి - యానాం

యానాం డ్రీమ్స్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాలలో శనివారం 2024 నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. వేడుకల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. 2024 ప్లకార్డులు, బెలూన్లను ప్రదర్శించారు. విద్యార్థులచే ఏకో ఫ్రెండ్లీ గ్రీటింగ్స్ కార్డులను తయారు చేయించారు. పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల మేనేజర్ శేరు వర్మ, ప్రధానోపాధ్యాయిని మాధ్యూ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి యూత్ సెక్రటరీగా భైరవమూర్తి

తాళ్లరేవు : వైసిపి యువజన విభాగం అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శిగా కోరంగి పంచాయతీ ఉపసర్పంచ్ కామాడి భైరవమూర్తి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో భైరవమూర్తి మాట్లాడారు. తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి పదవిని అప్పగించినందుకు సిఎం వైఎస్.జగన్, ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్కు కతజ్ఞతలు తెలిపారు.

కౌన్సిల్ సమావేశానికి అధికారుల గైర్హాజరు

సామర్లకోట రూరల్ : నెలకు ఒకసారి నిర్వహించే కౌన్సిల్ సమావేశానికి అధికారులు హాజరు కాకపోతే ఎలా అని అధికార పార్టీ కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీనారాయణ, నేతల హరిబాబు, రేడ్నం సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మున్సిపల్ చైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ, ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ నెలకు ఒకసారి నిర్వహించే కౌన్సిల్ సమావేశానికి అధికారులు లేనప్పుడు సమావేశాలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు.

ఉత్సాహంగా క్రిస్మస్ వేడుకలు

తాళ్లరేవు : ఉషోదయా వికలాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం కోరంగిలో క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. సామర్లకోట యూనివర్సల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎన్.రాజు సమక్షంలో వికలాంగులు క్రిస్మస్ కేకు కట్ చేశారు. దాతలు ప్రవీణ్ రెడ్డి, మేరీ, మంజుల సమకూర్చిన నిత్యావసర వస్తువులు, కూరగాయలు, దుప్పట్లు, చీరల కిట్లను పంపిణీ చేశారు. కె.శ్రీనివాస్, సీతామహాలక్ష్మి, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

వేడుకలను కుటుంబంతో జరుపుకోవాలి



ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

నూతన సంవత్సరం వేడుకలు కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని ఎస్ఐ నాగార్జున రాజు సూచించారు. 31న కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా అనుమతి లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు వంటివి నిర్వహించరాదన్నారు. పబ్లిక్ స్థలాల్లో వేడుకలు అనుమతించబోమన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం దుకాణాలను, రెస్టారెంట్లను నిర్ణీత సమయంలో మూసివేయాలని, బైకుల సైలెన్సర్లు తీసి నడపరాదని, డిజెలు వంటివి పెట్ట రాదన్నారు.



పోస్టర్ను ఆవిష్కరిస్తున్న స్రవంతి, సభ్యులు

పర్యావరణం పట్ల స్పృహ అవసరం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

విద్యార్థుల్లో పర్యావరణ పట్ల స్పృహ అవసరం అని ఎపి నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర సంచాలకులు పి.స్రవంతి అన్నారు. సామర్లకోట ప్రతిభ పాఠశాలను శనివారం ఆమె సందర్శించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్టాడుతూ విద్యార్థుల్లో పర్యావరణం పట్ల స్పృహ అవసరమని తెలిపారు. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ ఎస్వివిజి.ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంధనం పొదుపుగా వాడాలని, సోలార్ ఎనర్జీని వినియోగించడం పెంచాలని తెలిపారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత ప్రపంచాన్ని నిర్మించవలసిన బాధ్యత అందరిపైనా ఉందని, పాఠశాల డైరెక్టర్ సుధారాణి ప్రకాష్. ప్రిన్సిపల్ సునీత, వైస్ ప్రిన్సిపల్ శ్రీగౌరి, ఎం.బ్రహ్మన్న, బండి శ్రీనివాసరావు, సత్యనారాయణ, కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైసిపి మునిగిపోయే నావ : అనంతలక్ష్మి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రాష్ట్రంలో వైసిపి మునిగిపోయే నావ అని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి అన్నారు. తూరంగి, రాయుడుపాలెంలో శనివారం వారు టిడిపి మినీ మానిఫెస్టో ప్రతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు. అక్రమాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. అధికార వైసిపి ప్రభుత్వం ఒక్క అవకాశం అంటూ అధికారం చేపట్టి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గుల్లిపల్లి శ్రీనివాసరావు, మిరప సూర్య ప్రకాష్, జక్కే అప్పన్న, యాసలపు కన్నబాబు, గురి గణేష్ కుమార్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సతీష్ రెడ్డి

ఆదిత్యలో మిలాన్-2023 సంబరాలు

ప్రజాశక్తి-గండేపల్లి


సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో ఆదిత్య సిబ్బంది కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం మిలాన్-2023 శనివారం ఉత్సాహంగా సాగింది. పిల్లలకు పలురకాల చిరుతిండ్లతో పాటు బహుమతులు అందించారు. ఆదిత్యలో సేవలందిస్తున్న సిబ్బందిని ఘనంగా సత్కరించారు. 23 ఏళ్ల క్యాంపస్ అభివృద్ధిపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. ఆదిత్య అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి ఆదిత్య ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. ఆదిత్య సిబ్బందిచే ప్రదర్శించిన స్కిట్లు, సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జెఎన్టియుకె రెక్టార్ డాక్టర్ కెవి.రమణ పాల్గొన్నారు. డాక్టర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ సిబ్బంది సహకారం సంస్థ మనుగడకు తోడ్పాటు అందిస్తోందన్నారు.

సహారా బాండ్లు పడిపోయినవి

పెద్దాపురం కొండయ్యపేట నివాసి పెద్దపువ్వల సత్యనారాయణరావు, S/o. కృష్ణారావు తెలియజేయునది ఏమనగా, నేను ది. 11-8-2023న నా పేరున వున్న 9 సహారా బాండ్లు జిరాక్స్ నిమిత్తం పెద్దాపురం మెయిన్రోడ్లో తీసుకుని వెడుతుండగా పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు
పెద్దపువ్వల సత్యనారాయణరావు
S/o. కృష్ణారావు (లేటు)
డో.నెం. 1-2-18/40, కొండయ్యపేట
పెద్దాపురం, కాకినాడ జిల్లా
సెల్: 8919757909, 9849334741

ప్రకటన



కీ॥శే॥ కుడుపూడి గణేశ్వరరావు (లేటు)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్.యానం గ్రామ కాపరస్తులు కుడుపూడి బ్రహ్మాజీ S/o. గణేశ్వరరావు వ్రాయించి ఇచ్చిన ప్రకటన. నా తండ్రి కుడుపూడి గణేశ్వరరావు ఎస్. యానం గ్రామంలో మా ఇంటి వద్ద ది. 25.7.2017 సం.రం.లో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: కుడుపూడి బ్రహ్మాజీ, S/o. గణేశ్వరరావు, ఎస్.యానం, ఉప్పలగుప్తం మండలం, సెల్ : 9676952676

లింక్ దస్తావేజు పోయినది

నా క్లయింటు తాంద్ర రఘు, S/o.(లేటు) తాంద్ర సత్యనారాయణ, కడియం కాపురస్తులు ఇచ్చిన సంజాయిషి ప్రకారం తెలియజేయునది ఏమనగా ..

నా క్లయింటు యొక్క క్రియ దస్తావేజుకు, లింకు దస్తావేజు అయిన క్రయ దస్తావేజు నెం. **4169/2011** తేది. **22-09-2011** SRO కడియం నెంబరు గల లింక్ దస్తావేజు ది. **20-12-2023**వ తేదీన దేవీచౌక్ సెంటర్ నందు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. ఎంతవెతికినా కనిపించలేదు. కనుక పై నెంబరు గల లింక్ దస్తావేజు ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్కి తెలియపర్చ వలసిందిగా కోరుచున్నాను.

ఎన్.రవిశంకర్, అడ్వకేటు,
డోరునెం.79-16-05
పోస్టల్ కోలనీ,
వివేకానంద వీధి, రాజమండ్రి.
సెల్: 9440324108

దావా సమను

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 204/2018

బిట్వీన్:
గొలుగూరి వెంకట ప్రవీణ్కుమార్రెడ్డి -వాది
అండ్
దంగేటి వెంకట శ్రీనివాసు -ప్రతివాది

టు:
దంగేటి వెంకట శ్రీనివాసు, S/o. కృష్ణమూర్తి, వయసు 49 సం॥లు, స్కూల్ టీచర్, జిల్లాపరిషత్ హైస్కూల్, మాధవపట్నం, R/o. డోర్ నెం. 11-7-5, 2వ ఫ్లోర్, ఓల్డ్ పవర్ హౌస్ వీధి, కుళాయి చెరువు వద్ద, డి.యం అండ్ హెచ్.ఓ ఆఫీస్ ఎదురుగా, రామారావుపేట, కాకినాడ, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ జిల్లా, కాకినాడ జె.సి.జె.సి.

పై నెంబరు గల దావా గ్రంథములో ప్రతివాది అయిన మీరు శ్రీ పై కోర్టు వారి ద్వారా ఎన్నిమారులు సమన్లు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కాబట్టి శ్రీ పై కోర్టు వారు పై గ్రంథములో మీయొక్క హాజరు నిమిత్తం **తేదీ. 11-01-2024 సం॥** నాటికి వాయిదా వేసి **ఉన్నారు. సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు వారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై దావా గ్రంథములో మీ యొక్క వాదనలు దకలు చేసుకొనవలెను. అటుల హాజరు కాని పక్షంలో దావా గ్రంథములో శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించుదురు.

వాయిదా తేదీ: 11-01-2024
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
టి.ఎస్.ఎస్.ఎస్.ఎన్.చలపతికుమార్
రామచంద్రపురం అడ్వకేట్
తేదీ:18-12-2023 రామచంద్రపురం


కౌన్సిల్ సమావేశంలో అధికారుల నిలదీత

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ పరిధిలో ఆదాయ వనరులను పరిరక్షించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. శనివారం చైర్పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో కౌన్సిలర్లు త్సలికి సత్య భాస్కరరావు, విజ్జపు రాజశేఖర్, విడదాసరి రాజా, ఆరెళ్ల వీర రాఘవ మాట్లాడారు. మున్సిపల్ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో ఆదాయ వనరుల పరిరక్షణలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అనధికార లేఅవుట్లు మున్సిపాలిటీ పరిధిలో పెరిగిపోతున్నాయన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన టాక్సుల ఆదాయం రప్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆ స్థలాలను పరిరక్షించాలని, స్థలాల పరిరక్షణకు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించాలన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మేనేజర్ జ్యోతిరాణి, డిఇఇ ఆదినారాయణరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ దావీదు రాజు, ఆర్ఒ చంద్రశేఖరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి



బాధితులకు చెక్కులు అందిస్తున్న పవన్ కల్యాణ్

ఆపత్కాలంలో పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు అండగా ఉండాలన్న ఆలోచనతోనే క్రియాశీలక సభ్యులకు ప్రమాద బీమా చేయించామని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. మూడు రోజుల పాటు ఆయన కాకినాడలోనే బస చేశారు. ఉమ్మడి జిల్లాలోని ఆయా నియోజకవర్గాల ఇన్ఛార్జిలు, ముఖ్య నాయకులతో అంతర్గత సమావేశాలు నిర్వహించారు. టిడిపితో పొత్తు ఉన్న నేపథ్యంలో ఎక్కడా ఎటువంటి విభేదాలకు తావు లేకుండా కలిసి ముందుకు సాగాలని సూచించారు. ఇటీవల వివిధ ప్రమాదాల్లో మరణించిన వారికి నివాళులు అర్పించారు. వారి కుటుంబాలను పరామర్శించి, రూ.5 లక్షల చొప్పున బీమా చెక్కులు అందచేశారు. నాదెండ్ల మనోహర్, పంతం నానాజీ, ముత్తా శశిధర్, పితాని బాలకృష్ణ, తోట సుధీర్, శెట్టిబత్తుల రాజబాబు, పొలిశెట్టి చంద్రశేఖర్, బండారు శ్రీనివాసరావు, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఉన్నారు.

ప్రకటన



కీ॥శే॥ ముంగండ పల్లాలమ్మ (లేటు)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి గ్రామ పంచాయతీ, సూదాపాలెం గ్రామ కాపరస్తులు ముంగండ రామచంద్రరావు వ్రాయించి ఇచ్చిన ప్రకటన. నా తల్లి ముంగండ పల్లాలమ్మ సూదాపాలెం గ్రామంలో మా ఇంటి వద్ద ది. 09-04-1990 సం.రం.లో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: ముంగండ రామచంద్రరావు, S/o. అర్జున్న సూదా పాలెం, భీమనపల్లి గ్రామ పంచాయతీ, ఉప్పలగుప్తం మండలం, సెల్ : 9394403883.